Reg. No. 1118 315749 విడిపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol. 30. Andhra Patrika Madras, Friday, 25-6-43 No. 72

పార్లమెంటు రద్దు

ఆస్ట్రేలియాలో కొత్త ఎన్నికలు

కాన్బెరా, జూన్ 24:—

ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ప్రతినిధుల సభలో కర్టిన్ గారు రెండు ముఖ్యవిషయములను గూర్చి ప్రకటన చేసిరి. తమ మంత్రివర్గముపై విశ్వాసరాహిత్య తీర్మానము ఒకవోటుతో ఓడిపోయుటప్పటికిని సభను రద్దుచేసి ఎన్నికలు జరుపుటకే కర్టిన్‌గారు ఉద్దేశించిరి. ఈ ఉద్దేశ్యమును స్పష్టముగా సభలో ప్రకటించుచు సప్లయి బిల్లు నెగ్గగానే సభను రద్దుపరచు తీర్మానమును తొలిసత్తమని కర్టిన్‌గారు చెప్పిరి. ప్రభుత్వ పక్షమునకు ప్రతిపక్షములకు మధ్య తీవ్రమగు భేదాభిప్రాయము లేర్పడియున్న ఇప్పటి పార్లమెంటుతో పనిజరుపు కష్టమ, కనుక అభిప్రాయభేదము కలిగిన అంశములపై ప్రజాభిప్రాయము వెల్లడియగుటకు వీలుగా క్రొత్తగా ఎన్నికలు జరుపుట యుక్తమనిరి. పార్లమెంటుకన్నను జాతిని ఎన్నుకొను వోటర్లను ప్రజలే ఎక్కువ అధికారముకలవారగుటచే ఏ విషయములో నైనను అంత్యనిర్ణయము చేయుటకు వారే సమర్థులు, అని కర్టిన్‌గారు నుడివిరి.

సభలో ప్రతికూల పక్షములవారుగూడ క్రొత్తగా ఎన్నికలు జరుగవలెననియే వాంఛించుచున్నారు.

కార్మికమంత్రి జరోపణనుగూర్చి విచారణ

కర్టిన్‌గారు నేడు సభలో ప్రకటించిన మరొకవిషయము కార్మికమంత్రిచర్యనుగురించి. ఇప్పటిమంత్రివర్గములో కార్మిక మంత్రియగు ఎడ్వర్డ్సుగారు తత్పూర్వం మంత్రివర్గమునుగురించిఒక ఆరోపణచేసియుండిరి. ఆస్ట్రేలియాపై శత్రువు దండెత్తుచో, బ్రిస్బేన్ ఆక్షేలేదు గీలవరకు వెనుకకు తగ్గుటకు ఆ మంత్రివర్గము ఒక కార్యక్రమము తయారుచేసియుండెననియు, ఆ కార్యక్రమమునకు సంబంధించిన కాగితము లిప్పుడు కనబడుటలేదనియు ఎడ్వర్డ్సువాడ్డుగారు చెప్పియుండిరి. "ఈ ఆరోపణ నిజమా కాదా అన్నవిషయమై విచారణజరుపుటకు ఒక సంఘమును నియమింతును. ఆ సంఘము విచారించి నివేదిక సమర్పించునరకు వాడ్డుగారిని మంత్రిపదవినుండి తాత్కాలికముగా తొలగించెదను. కాగితములు పోయినవని ఋజువైనచో ఎట్లు పోయినవో పరిశీలనగా విచారణ జరిపింపగలను." అని కర్టిన్‌గారు తెలిపిరి.

ప్రస్తుత మంత్రివర్గ సమర్థన

తమ మంత్రివర్గముయొక్క పరిపాలనలో ఆస్ట్రేలియాకు మంచి కలిగినది కాని చెడుగు కలుగలేదని కర్టిన్‌గారు స్పష్టముగా క్రిందివిధముగా సమర్థించిరి:

"బ్రిటను ఏరీతిగా జర్మను విమానములను పారద్రోలి అపాయము తప్పించుకొనెనో మా ఆధ్వర్యము క్రింద ఆస్ట్రేలియా ఆ విధముగానే అపాయము తప్పించుకొన గలిగెను." న్యూగినీలో ఎట్టికష్టముల కోర్చి మనసేన విజయము సాధించెనో క్రమముగా చెల్లడి కానలదు.

గొప్ప అమెరికనుసహాయము

మన దక్షిణ నైరృతి పసిఫిక్ ప్రాంతములలో ఇప్పటున్న అమెరికను భూసైన్యము సంఖ్యలో ఆస్ట్రేలియను భూసైన్యములో సమానము. ఇక్కడ మన విమాన బలముకన్న ఇక్కడ అమెరికను విమాన బలమే ఎక్కువ. మనకు అమెరికనులవల్ల సంపూర్ణమగు సహాయము ఈ విధముగా సమకూరినది.

అమెరికా సంయుక్త రాష్ట్రముల నుండి ఆస్ట్రేలియావరకు సముద్ర మార్గమును కాపుకాయుటమహాభారమును అమెరికా సంయుక్త రాష్ట్రాలకాదేళము వహించియున్నది.

సింగపూరులోనుండిన బ్రిటిషు నౌకాదళము మనకు ఏవిధముగా పత్తాని చేయునని మన మాశించితిమో, ఆ యా విధముల మా వాయిలోని అమెరికను నౌకాదళము మనకు తోడ్పడినది.

ఎన్నికలలో డిమెలరా పార్టీ పరిస్థితి

ప్రతికూలవర్గములకన్నను రెండువోట్లు తక్కువ

డబ్లిను, జూన్ 25:—

దక్షిణ ఐర్లాండు అసెంబ్లీలో పార్లమెంటుకు జరుగుచున్న ఎన్నికల ఫలితము చాలావరకు తెలిసిపోయినది. ఇంకను 8 స్థానముల సంగతిమాత్రము తెలియలేదు. మొత్తం స్థానములసంఖ్య 139,130 స్థానములలో డిమెలరాగారి ఫియన్నా ఫేయిల్ పార్టీకి 64 స్థానములు, ప్రతికూలపక్షముల కన్నిటికి కలసి 63 స్థానములు లభించెను. ప్రతికూలపక్షములలో కాన్స్టిట్యూషన్ పార్టీకి 29 స్థానములు, కార్మికుల పార్టీకి 16 స్థానములు కర్షకుల పార్టీకి 13 స్థానములు, ఇండిపెండెంటు పార్టీకి 8 స్థానములును వచ్చెను.

కాన్స్టిట్యూషన్‌గారి 20 ఏళ్ల కుమారులు సరిలియాం క్రాన్స్టన్‌గారు గెలుపొందిరి.

డిమెలరాగారితోపాటు వారి మంత్రివర్గములో నుండినవారందరు ఎన్నుకొనబడిరి.

ఇంగ్లండుకు రాజుగారి రాక

లండను, జూన్ 23:—

రాజుగారు ఉత్తరాఫ్రికా నుండి విమానముపై నేడుదయం ఇంగ్లండు తిరిగి వచ్చిరి.

రాజుగారి పనులు రాణిగారు నిర్వహించిరి

ఉత్తరాఫ్రికా సైన్యములను తనిఖీచేయుటకు రాజుగారు వెళ్లినపుడు వారి ముఖ్యమైన పనులను రాణిగారు నిర్వహిస్తున్నారు. సామ్రాజ్య వ్యవహారాలకు సంబంధించే పనులను ఆమె యూచుకొనుచున్నది. రాజు పంతకంచేయదలసిన పత్రాలను ఆమె స్వంతముగా సంతకం చేస్తున్నది. ప్రధానయు నుయితరమంత్రులును రాణిగారికి ప్రభుత్వవ్యవహారాల సంగతులను, అప్పుడప్పుడు తెలుపుచూ తమ కష్టాలుగూర్చి చర్చించుచున్నారు. అనేక సమస్యలను రాణిగారు అతిదురుకుగా గ్రహించుచున్నందుకు వారు ఆశ్చర్యపడుచున్నారు.

బ్రిటిషువైఖరిలో మార్పులేదు

పార్లమెంటులో ఎమెరీ ప్రకటన

వేతనము నియామకమునుగురించి ప్రశ్నలు

లండన్, జూను 24:—

ఫీల్డ్ మార్షల్ సర్ ఆర్చిబాల్డ్ వావెలు నియామకమువల్ల భారతదేశ స్వపరిపాలనాభివృద్ధి విషయమున బ్రిటిషు ప్రభుత్వమువా రవలంబించుచున్న కార్యపద్ధతులు మారవని కామన్సుసభలో నేడు ఇండియామంత్రి ఎమెరీ గారు ప్రకటించిరి.

ఈసందర్భమున అమెరికా రిట్లు చెప్పిరి:—

జగద్విఖ్యాతి గాంచిన సేనాధిపతి వావెలును సార్వభౌముడు భారత రాజప్రతినిధిగా నియమించుటవల్ల సర్వత్ర సంతృప్తి కలిగినది. ఈ సంతృప్తిలో సభవారు పాల్గొందురని నమ్ముచున్నాను. ఈ ఉన్నతోద్యోగబాధ్యతలను నిర్వర్తించుటలో వావెలుగారికి సంపూర్ణ విజయము కలుగుగాతయని గూడ సభవారు కోరుదురని నమ్ముచున్నాను.

ప్రభుత్వ విధానము మారదు

వావెలును నూతన రాజప్రతినిధిగా నియమించుటవల్ల భారత స్వపరిపాలనాభివృద్ధి విషయమున బ్రిటిషుప్రభుత్వమువారు పూచీ నిచ్చినట్టియు నిర్ణీతమైనట్టి కార్యవిధానము మారదని వేరుగా నేను చెప్పనవసరము లేదు.

సర్ ఆర్చిబాల్డ్ వావెలు విశాలదృష్టి కలవా డనుటచేతను, రాజప్రతినిధికార్యవర్గ సభ్యుడుగా నుండి అనుభవము సంపాదించినవా డనుటచేతను, చాలా కష్టసమయమున పతి దీర్ఘకాలము రాజప్రతినిధిగా నుండి అత్యంతి సమర్థుడనిపించుకొన్న రాజనీతి విశారదుడు లిన్‌లిత్గో ప్రభువుస్థానము నలంకరించుటకు అన్ని విధముల తగియుండుననుట కెట్టి సందియమూ లేదు.

భారతీయుని నియమించు విషయం మాలోచించిరా?

ఈ స్థానమునకు భారతీయుని నియమించు విషయం విచారించిరా యని లేబర్ పార్టీ సభ్యుడగు సారెన్సన్‌గారు ప్రశ్నింపగా, అందులకు తాను ప్రత్యుత్తర మొసంగ సంసిద్ధుడై యుండలేదని ఎమెరీగా రనిరి.

సారెన్సన్: భారతీయుని నియమించు విషయం విచారింపబడలేదని నే నర్థముచేసికొనవలెనా?

ఇందుకుగూడ ప్రత్యుత్తరము లేదు.

గాంధిలేఖను యెందుకు ప్రచురింపలేదు?

దౌర్జన్యమును ఖండించుచు గాంధిగారు సెప్టెంబరు 23 వ తేదీన రాజప్రతినిధికి వ్రాసినలేఖను రాజప్రతినిధి - గాంధిలేఖ లతోబాటు ప్రచురింపలేదని సారెన్సన్‌గారు చెప్పిరి. అసలు యిట్టిలేఖ యున్నట్లు రాజప్రతినిధిగాని, ఇండియా మంత్రిగాని యెందుకు తెలిపియుండలేదని సారెన్సన్‌గా రడిగిరి.

ఇందువిషయమై ఎమెరిగా రిట్లుచెప్పిరి:—

సారెన్సనుగారు శ్రమపడుచున్నారు. సెప్టెంబరు నెలలో గాంధిగారివద్దనుండి ఒక్క లేఖమాత్రము వచ్చెను. ఆ లేఖ రాజప్రతినిధికిగాక, ఇండియాప్రభుత్వ హోం డిపార్టుమెంటు సెక్రటరీకి పంపబడెను. ఆలేఖపై సెప్టెంబరు 28 తేదీయుండెను. భారతదేశ మండలి పత్రికా ప్రతినిధులకు లేఖల నందజేయు సమయమున ఆలేఖ సెప్టెంబరు 28 వ తేదీ లేఖగా వర్ణింపబడెను. జనవరి 19 తేదీన వ్రాసినలేఖలో గాంధిగారు పొరబాటున ఆలేఖ సెప్టెంబరు 21 తేదీ లేఖయని తెలుపుటచే, లండన్ పత్రికా ప్రతినిధులకు ఉత్తర ప్రత్యుత్తరముల నందజేయు సమయమున నది సెప్టెంబరు 21 తేదీ లేఖగా తెలుపబడెను. అత్యంత శోచనీయమగు విధ్వంసకార్యములు జరిగినట్లు తెలియుచున్నదని ఆ లేఖలో గాంధిగారు చెప్పి అందుకు బాధ్యత ప్రభుత్వమువారిదేగాని, కాంగ్రెసుపార్టీవారిది కాదనెను. దౌర్జన్య కార్యములను ఆయన నిర్ద్వంద్వముగా ఖండించి యుండలేదు.

సారెన్సను: ఈ విధ్వంస కార్యములను ఖండించుచు గాంధిగారు లేఖ వ్రాసిరని త్రి. పి. రాజగోపాలాచారిగారు నిశ్చితముగా చెప్పియుండెను. ఈ విషయము రాజప్రతినిధికి తెలియునా? ఈ విధ్వంస కార్యముల విషయమై అభిప్రాయము తెలుపనందుకు గాంధిగారు తీవ్రముగా విమర్శింపబడుచున్న సమయమున యిందు విషయమై ఒక్కమాటయైనను యెందుకు చెప్పలేదు?

ఎమెరీ: గాంధిగారుచేసిన పొరబాటువల్ల సారెన్సన్‌గారో, రాజగోపాలాచారిగారో బుద్ధిపూర్వకముగా కాకపోయిననూ ఈ ప్రమాదమునకు లోనైరి.

భారత స్వాతంత్ర్యవాదుల ఊరేగింపు నిషేధము

మే 29 తేదీన భారతస్వాతంత్ర్యవాదులు చేయదలచిన 'ప్రకటన పత్రాల ఊరేగింపును' యెందుకు నిషేధించిరి? అని కామన్సు సభలో హోంసెక్రటరీ మారిసన్‌గారి నడిగిరి.

మారిసన్ గా రిట్లు చెప్పిరి:—

దేశరక్షణ నిబంధనల ననుసరించి రాజకీయ సంబంధమగు ఊరేగింపులు నిషేధింపబడినవని పోలీసు కమిషనరు హెచ్చరిక గావించినను, ఊరేగింపుచేయ వారుప్రయత్నించిరి. పోలీసులు తమ ప్రయత్నము నాపిరి.

పోలీసువారు క్రూరంగా ప్రవర్తించిరని ఇండిపెండెంటు లేబర్‌పార్టీ సభ్యుడగు మాక్‌స్టనుగారు గావించిన సూచనకు ప్రత్యుత్తర మొసంగుచు, ఉత్తరువు నుల్లంఘించుటకు 5 గురిని సమావేశపరచు నిట్టి తుంటరి మనస్కులవల్ల పోలీసులకు యిబ్బందులు కలుగరాదని మారిసన్ గా రనిరి. ఈ విధంగా మాటకుమాట బదులు చెప్పినందుకు సభవారు హర్షధ్వానములు గావించిరి.

అమెరికాలో కొట్లాటలు

నేరస్థులకు శిక్షలు

డిట్రాయిట్, జూను 24:—

అమెరికాలో ఇటీవల శ్వేతజాతులకు నీగ్రోలకు జరిగిన కొట్లాటలలో అరెస్టు చేయబడి ప్రాసిక్యూషను చేయబడినవారిలో ఇంతవరకు 15 మందికి శిక్షలు విధింపబడెను. ఒక్కొక్కనికి 90 రోజులు శిక్ష విధింపబడెను. మిచిగాను పరగణాలోని డిట్రాయిట్ నగరంలో ఇప్పుడు సంక్షోభం శాంతించింది.

జర్మనీదృష్టి రష్యాపై లేదు

ఇటలీ రక్షణలో నిమగ్నమైయున్నది

అమెరికామంత్రి అభిప్రాయము

వాషింగుటను, జూను 24:—

ఇంకను రష్యాలో యుద్ధము లేకత్రవ్వుటలు సార్వభౌముడు భారత రాజప్రతినిధిగా నియమించుటవల్ల సర్వత్ర సంతృప్తి కలిగినది. ఈ సంతృప్తిలో సభవారు పాల్గొందురని నమ్ముచున్నాను. ఈ ఉన్నతోద్యోగబాధ్యతలను నిర్వర్తించుటలో వావెలుగారికి సంపూర్ణ విజయము కలుగుగాతయని గూడ సభవారు కోరుదురని నమ్ముచున్నాను.

ప్రభుత్వ విధానము మారదు

వావెలును నూతన రాజప్రతినిధిగా నియమించుటవల్ల భారత స్వపరిపాలనాభివృద్ధి విషయమున బ్రిటిషుప్రభుత్వమువారు పూచీ నిచ్చినట్టియు నిర్ణీతమైనట్టి కార్యవిధానము మారదని వేరుగా నేను చెప్పనవసరము లేదు.

సర్ ఆర్చిబాల్డ్ వావెలు విశాలదృష్టి కలవా డనుటచేతను, రాజప్రతినిధికార్యవర్గ సభ్యుడుగా నుండి అనుభవము సంపాదించినవా డనుటచేతను, చాలా కష్టసమయమున పతి దీర్ఘకాలము రాజప్రతినిధిగా నుండి అత్యంతి సమర్థుడనిపించుకొన్న రాజనీతి విశారదుడు లిన్‌లిత్గో ప్రభువుస్థానము నలంకరించుటకు అన్ని విధముల తగియుండుననుట కెట్టి సందియమూ లేదు.

భారతీయుని నియమించు విషయం మాలోచించిరా?

ఈ స్థానమునకు భారతీయుని నియమించు విషయం విచారించిరా యని లేబర్ పార్టీ సభ్యుడగు సారెన్సన్‌గారు ప్రశ్నింపగా, అందులకు తాను ప్రత్యుత్తర మొసంగ సంసిద్ధుడై యుండలేదని ఎమెరీగా రనిరి.

సారెన్సన్: భారతీయుని నియమించు విషయం విచారింపబడలేదని నే నర్థముచేసికొనవలెనా?

ఇందుకుగూడ ప్రత్యుత్తరము లేదు.

గాంధిలేఖను యెందుకు ప్రచురింపలేదు?

దౌర్జన్యమును ఖండించుచు గాంధిగారు సెప్టెంబరు 23 వ తేదీన రాజప్రతినిధికి వ్రాసినలేఖను రాజప్రతినిధి - గాంధిలేఖలతోబాటు ప్రచురింపలేదని సారెన్సన్‌గారు చెప్పిరి. అసలు యిట్టిలేఖ యున్నట్లు రాజప్రతినిధిగాని, ఇండియా మంత్రిగాని యెందుకు తెలిపియుండలేదని సారెన్సన్‌గా రడిగిరి.

ఇందువిషయమై ఎమెరిగా రిట్లుచెప్పిరి:—

సారెన్సనుగారు శ్రమపడుచున్నారు. సెప్టెంబరు నెలలో గాంధిగారివద్దనుండి ఒక్క లేఖమాత్రము వచ్చెను. ఆ లేఖ రాజప్రతినిధికిగాక, ఇండియాప్రభుత్వ హోం డిపార్టుమెంటు సెక్రటరీకి పంపబడెను. ఆలేఖపై సెప్టెంబరు 28 తేదీయుండెను. భారతదేశ మండలి పత్రికా ప్రతినిధులకు లేఖల నందజేయు సమయమున ఆలేఖ సెప్టెంబరు 28 వ తేదీ లేఖగా వర్ణింపబడెను. జనవరి 19 తేదీన వ్రాసినలేఖలో గాంధిగారు పొరబాటున ఆలేఖ సెప్టెంబరు 21 తేదీ లేఖయని తెలుపుటచే, లండన్ పత్రికా ప్రతినిధులకు ఉత్తర ప్రత్యుత్తరముల నందజేయు సమయమున నది సెప్టెంబరు 21 తేదీ లేఖగా తెలుపబడెను. అత్యంత శోచనీయమగు విధ్వంసకార్యములు జరిగినట్లు తెలియుచున్నదని ఆ లేఖలో గాంధిగారు చెప్పి అందుకు బాధ్యత ప్రభుత్వమువారిదేగాని, కాంగ్రెసుపార్టీవారిది కాదనెను. దౌర్జన్య కార్యములను ఆయన నిర్ద్వంద్వముగా ఖండించి యుండలేదు.

సారెన్సను: ఈ విధ్వంస కార్యములను ఖండించుచు గాంధిగారు లేఖ వ్రాసిరని త్రి. పి. రాజగోపాలాచారిగారు నిశ్చితముగా చెప్పియుండెను. ఈ విషయము రాజప్రతినిధికి తెలియునా? ఈ విధ్వంస కార్యముల విషయమై అభిప్రాయము తెలుపనందుకు గాంధిగారు తీవ్రముగా విమర్శింపబడుచున్న సమయమున యిందు విషయమై ఒక్కమాటయైనను యెందుకు చెప్పలేదు?

ఎమెరీ: గాంధిగారుచేసిన పొరబాటువల్ల సారెన్సన్‌గారో, రాజగోపాలాచారిగారో బుద్ధిపూర్వకముగా కాకపోయిననూ ఈ ప్రమాదమునకు లోనైరి.

భారత స్వాతంత్ర్యవాదుల ఊరేగింపు నిషేధము

మే 29 తేదీన భారతస్వాతంత్ర్యవాదులు చేయదలచిన 'ప్రకటన పత్రాల ఊరేగింపును' యెందుకు నిషేధించిరి? అని కామన్సు సభలో హోంసెక్రటరీ మారిసన్‌గారి నడిగిరి.

మారిసన్ గా రిట్లు చెప్పిరి:—

దేశరక్షణ నిబంధనల ననుసరించి రాజకీయ సంబంధమగు ఊరేగింపులు నిషేధింపబడినవని పోలీసు కమిషనరు హెచ్చరిక గావించినను, ఊరేగింపుచేయ వారుప్రయత్నించిరి. పోలీసులు తమ ప్రయత్నము నాపిరి.

పోలీసువారు క్రూరంగా ప్రవర్తించిరని ఇండిపెండెంటు లేబర్‌పార్టీ సభ్యుడగు మాక్‌స్టనుగారు గావించిన సూచనకు ప్రత్యుత్తర మొసంగుచు, ఉత్తరువు నుల్లంఘించుటకు 5 గురిని సమావేశపరచు నిట్టి తుంటరి మనస్కులవల్ల పోలీసులకు యిబ్బందులు కలుగరాదని మారిసన్ గా రనిరి. ఈ విధంగా మాటకుమాట బదులు చెప్పినందుకు సభవారు హర్షధ్వానములు గావించిరి.

మహాదేవపట్నం అగ్నిప్రమాదం

ఇండ్లు, పౌరులు, పరశురామప్రీతి

భీమవరం, జూను 23:—

భీమవరమునకు దాదాపు ఆరుమైళ్లదూరమునగల మహాదేవపట్నం అనే గ్రామములో నున్న పట్టపగటిపూట గొప్ప అగ్నిప్రమాదము సంభవించినది. ఆమంటలు అప్పటికి మరునాటివరకూ సాధ్యము కాలేదు. ఆ గ్రామ చుట్టుప్రక్కలప్రజ అనేకులు మంటలార్పుటకు సహాయపడినప్పటికి అసాధ్యమైనది. ఆ గ్రామ ప్రజలందరూ మిక్కిలి భయభ్రాంతులై రాత్రి తెల్లవార్లూ నిద్రలేక అల్లలాడవలసివచ్చినది. 11 పెంకుటిండ్లు, 13 పూరిండ్లు, 9 దూడలశాలలు, అయిదుగాదులు, నాలుగు ధాన్యపుపురులు, దగ్ధమైనట్లున్నూ, కొబ్బరిపనులు ప్రాణములు గోల్పోయినట్లు, దాదాపు 4260 రూపాయల కలెక్షనోట్లు కాలిపోయినట్లున్నూ తెలిసినది. ఈ సందర్భములో సొత్తు 50 వేల రూపాయలవరకు నష్టమువుండునని అంచనా వేయబడెను.

ఒకవృద్ధురాలు 15 సంవత్సరముల వయస్సుగలవారివురు అగ్నిప్రమాదమునకు గురి అయినారు. కాని వారు బ్రతికేవున్నారు. స్వస్థతలే జెందుచున్నారుకూడ. (స్వ. వి.)

అమెరికాలో బొగ్గుసప్లయి కంట్రోలు

కార్మికులసమ్మె సాగుచునే యున్నది

పిట్సుబర్గు, జూన్ 24:—

అమెరికా సంయుక్త రాష్ట్రములలోని పెన్సిల్వేనియా పరగణాలోని తూర్పుభాగంలో ఉన్న బొగ్గుగనులలోని 83 వేల మంది పనివాండ్లలో సుమారు 25 వేల మంది పనిలోకి తిరిగిపోవుటకు నిరాకరించి సమ్మె సాగించుచున్నారు. లూజెర్న్-లాకవాన్నా ప్రాంతంలోని బొగ్గుగనులలో అమెరికా రాష్ట్రముయొక్క గట్టి బొగ్గుగనుల కార్మికజనంలో సగంమంది ఉన్నారు.

సుమారు 24 వేల మంది కార్మికులు పనిలోకి పోవడం స్తంభించినప్పటికి పెన్సిల్వేనియాలో చాలామంది పనిలోనికి పోయిరికాని, పూర్తిగా పని సాగుటలేదు. పశ్చిమ వర్జీనియాలోని 130 వేల మంది పనివాండ్లలో చాలామంది తిరిగి పనిలోనికి వచ్చిరి.

పశ్చిమ పెన్సిల్వేనియాలో 20 వేల మంది కార్మికులు పనిలోనికి పోకూడదని తీర్మానించుకొనిరి. కాని వీరు సోమవారం పనిలోకి పోతారని అచటి కార్మికనాయకుడగు జాన్ బుసారెల్లోగారు చెప్పుచున్నారు. కార్మికులకు ఇవ్వబడిన జీతం హెచ్చింపు చాలదని చెప్పుచున్నారు.

క్రొత్తమరకలు ఏర్పాటు అయితేనే గాని పనిలోకి పోరాదని అంటున్నారు. ఉక్కుఫ్యాక్టరీల తాలూకు గనులలోని పనివాండ్లలో సుమారు సగంమంది పనిలోకి పోవలెనన్నది తీర్మానమును నిరాకరించినట్లుగా తెలియుచున్నది.

వాషింగుటను, జూను 24:—

అమెరికాప్రభుత్వ స్వదేశాంగ కార్యదర్శియగు హేలబ్రాన్ వ్యవహార పరిపాలనాధికారియగు హెరాల్డు పఫిస్సుగారు నేడు పత్రికా ప్రతినిధులతో ఇట్లు చెప్పిరి. గత 7 వారాలలోను అమెరికాలో మూడుసార్లు బొగ్గుగనులలో సమ్మెలు జరిగినవి. కనుక బొగ్గుసప్లయిని కంట్రోలుచేసి, ప్రభుత్వమువారే నిర్ణీత మితప్రమాణంలో లేవనింపుపద్ధతిని సప్లయి చేయవలసిన అగత్యమేర్పడవచ్చును.

డొడకనీస్ దీవి బాధి

దండయాత్రభయంచే ఇటాలియను చర్య

లండను, జూన్ 24:—

మధ్యధరాసముద్ర తూర్పు భాగమున డొడికనీసు దీవులమీటలలో మూర్చుకొనను ఉన్న దీవియగు కాస్టెల్లో రస్సోను ఇటాలియనులు ఖాళీచేసినట్లు జర్మనరేడియో తెలిపెను. నిరియా కోస్తానుండి బ్రిటిషువారు డొడికనీసుపై దండెత్తనున్నారని టర్కీ ముఖ్యపట్టణమగు అంకారానుండి జర్మను రేడియోకు సమాచారము తెలిసెను. డొడికనీసుమీద దండయాత్ర ప్రారంభమైనదనగానే ఇటలీలో సంచలనము జయలుగొనుట తథ్యము.

జిబ్రాల్టరులో మిత్రసాహాదళం

జర్మను రేడియోద్వారా, మధ్యధరాసముద్ర పశ్చిమభాగంలో, జిబ్రాల్టరులో గొప్ప మిత్రసాహాదళమున్నట్లు వ్యక్తమైనది. రెండు బ్రిటిషు విమానవాహక నౌకలు సెల్వుమరాడ్డి అను రెండు పెద్ద యుద్ధనౌకలు ఎలిజెబెత్ తరగతికి సంబంధించిన మరి రెండు పెద్ద యుద్ధనౌకలును ఇక్కడనే వున్నవి.

ఇటలీకోస్తాపైన దండెత్తుట లేక ఇటలీ సమీపమునన్నున్న సార్డీనియా సిసిలీలపైనను క్రీటుపైనను దండెత్తి తర్వాత గ్రీసు వంకకు దృష్టి మళ్లించుట, ఈ రెండును మిత్రమండలికి సాధ్యమేనని ఇటాలియను వార్తాసంఘము అభిప్రాయ పడుచున్నది.

విమానాశ్రయ స్వాధీనప్రయత్నము

జర్మనీలోని యుద్ధశాస్త్రజ్ఞులు అన్నిటిపైనను దాడిజరుప గలుగుటకుగాను క్రొత్త విమానాశ్రయములను ఆక్రమించుటకు మిత్రమండలి యోచించుచున్నదని న్యూయార్కు అమెరికను రేడియోద్వారా యుద్ధవిమర్శకు లొకరు జల్లడించేసిరి.

మనిషి యింతవరకు ఊహించుటకుగూడ వీలులేనంత గొప్ప యుద్ధసామగ్రి బ్రిటనుకు సమకూర్చుచున్నట్లు బ్రిటిషు కార్మికమంత్రి కార్యాలయములో పారిశ్రామిక కవిమనకు గా పనిచేయుచున్న జాన్ లిటిల్ గారు విశదము చేసిరి.

ఇటాలియనులకు జర్మనుసహాయం

ఇటాలియనులకు సహాయముగా జర్మనీ కొంత సేనను యూరోపు మధ్యధరా ప్రాంతమునకు పంపినట్లు జర్మనరేడియో చెప్పుకొనెను.

సార్డీనియాపై మిత్రవిమానదాడి

ఆల్జీర్సు, జూను 24:—

సార్డీనియాదీవిలో ఓల్బియా అనే రేవు ఇటాలియన్ జలవిమానాలు ఉండే ప్రదేశం. దానిమీద బ్రిటిష్ విమానాలు మంగళవారంనాడు బాంబులువేసెను. రేవులో ఒక నావపై బాంబులుపడి అది తునుకలయ్యెను. సైనిక భవనములు మీదను రేవు మీదను నాలా బాంబులుపడెను.

ఇటాలియను వ్రకటన

రోము, జూన్ 24:—

ఇటలీ ప్రభుత్వం నేడు యిట్లు ప్రకటించెను. సిసిలీలోని ఎంపిడోక్లీ రేవుమీదను శాలానిమీదను. బాంబులుపడి నూకాటానియాలో చాలాభవనములు నాశనమయ్యెను. ఇటలీలోని స్వీజామీద కూడా బాంబులువేయబడెను.

కెయిరో, జూను 24:—

సిసిలీలోని కామిసోవిమానాశ్రయం మీద జూను 22 తేదీ రాత్రి బ్రిటిషు విమానాలు బాంబులు వేసెను. అచటి కర్మాగారములు ధ్వంసమయ్యెను.

నూలు బట్టల వ్యాపారం

ఫార్వర్డు కాంట్రాక్టులనిషేధం

న్యూఢిల్లీ, జూను 24:—

నూలు, బట్టల వ్యాపారంలో ఫార్వర్డు కాంట్రాక్టుల నిషేధిస్తూ ఇవాళ భారతప్రభుత్వమా కీ క్రింది ప్రకటన చేశారు:—

1943 జూను 24 తేదీ కావల ప్రత్తి, నూలు, బట్టల వ్యాపారంలో ఫార్వర్డు కాంట్రాక్టు తీసుకోరాదు. కేవ క్లాజులకు విరుద్ధంగా అట్లా జరిగిన కాంట్రాక్టు ఇండియన్ కాంట్రాక్టు యాక్టు (1872) ననుసరించి రద్దు అగును.

కొన్ని ప్రత్యేకముగ పేర్కొనబడిన నూలు, బట్టల రకములకు ఇది వర్తించదు. కొన్ని ప్రత్యేక నిర్ణీతములగు ధరలకు నిర్ణీత మరకులప్రకారం చేయవలసిన సరుకు బట్వాడాలకునూ గూడా యీ ఉత్తర్వు వర్తించదు. అట్టి సరుకు బట్వాడాలకు సంబంధించిన వైల్వే రశీదులుగాని, పార్సుల్ పత్రములుగాని మరొక విధమైన ఆస్తిమీద ట్రాన్సఫరు చేయుటకు వీలులేదు.

ఇది అమలుకు వచ్చు తేదీ పూర్వము జరిగిన కంట్రాక్టుగాని, సైటుగాని, ప్రైజెస్‌గాని, బాధ్యతగాని, విధిగాని ఇందువల్ల మారదు.

ఈ ఉత్తర్వులో కాంట్రాక్టు అనగా ప్రత్తినూలు, బట్ట, క్రయవిక్రయ సందర్భమున టోకుగాగాని, చిల్లరగాగాని బ్రిటిషు ఇండియాలో జరిగించినది.

"ఫార్వర్డు కాంట్రాక్టు" అనగా భవిష్యత్తులో ఒక తేదీ నాటికి బట్టగాని, నూలుగాని బట్వాడా చేయుటకు జరిపిన కాంట్రాక్టు.





K. M 11

EDUCATIONAL

బెనారెస్ హిందూ యూనివర్సిటీ

లా డిగ్రీ పరీక్షకు స్త్రీలకు క్లాసులు. మంచి ఫలితములు. గతేడాది 70 మంది కంటె తక్కువగా మంది మాత్రమే సంపాదించుకున్నారు. వివరములకు:—ఆంధ్ర మహిళా సంఘమైనాక్షి, మద్రాసు.

బెనారెస్ అడ్మిషన్ పరీక్షా ఫలితాలు

భారత్ ట్యుటోరియల్ కాలేజి

తెనాలి (స్థాపితం 1928)

ఉత్తీర్ణులైనవారు (61%)

2-వ క్లాసు:—జక్కా వరసింహారావు, జక్కా రంగనాయకులు, మాలెంపాటి కోటీశ్వరరావు, మట్లపూడి జాకబ్, పుల్లేల దశరథ రామయ్య, గిరిపురపు పిచ్చయ్య, వేలుగూటి వెంకటలక్ష్మి.

3-వ క్లాసు:—చిచ్చాపల్లి రామస్వామి, బావులూరి సుబ్బరాజు, కడిసేవ మోకట రంగారావు, గుడ్లల రామకోటీశ్వరరెడ్డి.

కాలేజీ జూన్ 24 వ తేదీన తెరవబడినది. ఎస్. ఎస్. ఎల్. సి. స్టిల్ మెంటరీ, ఆంధ్ర మెట్రిక్యులేషన్, మద్రాసు పబ్లిక్ స్కూలేషన్ క్లాసులుగూడ గలవు. బెనారెస్ అడ్మిషన్ 1944 నుండి సంస్కృతము కంపల్సరీ చేయబడినది. 1943 లోను దీనికు సంవత్సరములలోను పరీక్షకు హాజరై తప్పినవారికిని, దరఖాస్తు సంపినవారికిని 1944 నకు మాత్రము సంస్కృతము లేదు. ఇది ఆఖరు వాన్సు. కాన ఇది గమనింపవలెను.

వి. యెం. చలపతి,
ప్రిన్సిపాలు.

Raja Lakhamagauda Law College, Belgaum.

REOPENS ON 30TH JUNE, 1943. The College is affiliated to the Bombay University and admits students for the LL. B. examinations under the New Course. Students that have passed the Intermediate Arts, Science or Commerce examinations of the Bombay University or equivalent examinations of other Universities are admitted to the 1st LL. B. class. The LL. B. course extends over 2 years only.

Eminent lawyers on the staff, well-equipped Library, Healthy surroundings, personal attention decent hostel arrangements, tutorial guidance, separate messing arrangements for South Indian students and a peaceful and congenial atmosphere are some of the unique features of this College. Food charges moderate.

Applications for admission to the College and Hostels received from 5th June.

45, Thalakwadi, Belgaum. | G. H. KELKAR, *Principal.*

వేలం నోటీసులు

శ్రీమతి తాణా అన్నంరాజుపేట భీసు సెంటీ ఫొరము గరిగ్రామములలో సుమారు యు 120 0-0, యు 200 లు మామిడితోటకు, బంజరుభూమి మెట్టుపొరకు, పాను పాక్కు నజరానాకు బహిరంగముగా 30-6-43 తేదీన కోటులో వేలం వేయబడును.

కావలయు భోగట్టాకు ఎస్టేటు కలెక్టరు అమీనుగారికి లేక యెస్టేటు కలెక్టరువారికి వ్రాయవలెను.

(సం) కె. ఎస్. అనంతరామన్,
ఎమ్. ఎ. బి. సి. ఎస్.,
ఎస్టేటు కలెక్టరు, విజయనగరం.

శ్రీముచిపట్నం తాలూకా గూడెపువలస గ్రామంలోని సుమారు All 49 ముల కవుబంపాడ గ్రామంలోని సుమారు All 100 ముల బంజరులోని పాకుపాక్కు తే 3-7-43 న శ్రీ ఉదయపల్లం సుకాంలో బహిరంగముగా నజరానాకు వేలం వేయబడును.

కావలయు భోగట్టాకు ఎస్టేటు కలెక్టరు వారికి లేక తాణా అమీనుగారికి వ్రాయవలయును.

(సం) కె. ఎస్. అనంతరామన్,
ఎ. బి. సి. ఎస్.,
ఎస్టేటు కలెక్టరు, విజయనగరం.

★ ది న్యూ గ్లోబ్ ★

నవనాగరికుల సర్వవస్తువిక్రయశాల

కుసెంటులోట్టు కాంపౌండు రెజవాడ

బట్టలకుట్టు మిషనులు, అందమైన గాజులు, అద్దాలు, పెట్టెలు, ఇంకా యింకెన్నో యితరవస్తువులు అతి చౌకధరలకు దొరకుచోటు. వివరములకు ఒకసారి విచ్చేయ ప్రార్థన.

గంటలపంచాంగం

స్వభాను నం॥ జ్యేష్ఠ బ॥ నవమి 1943 సం॥ జూన్ 26 శనివారం

శ॥ న సా 5-2 రేవ రా 7-16 వర్జ్యం 7-34 ల 9-8 కు.

బ॥ దశమి జూన్ 27 ఆదివారం

ఆ॥ న సా 4-1 అశ్వి రా 7-3 వర్జ్యం 3-5 ల 4-40 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ జ్యేష్ఠ బ॥ అష్టమి శుక్రవారము

ఎమెరీ ఉవాచ!

రాజకీయ పరిజ్ఞాత లాక్రమించవలసిన భారత రాజప్రతినిధి స్థానానికి సేనానాయకుడైన ఫీల్డుమార్షల్ వేవెలును నియమించడంచేత కనీసం యుద్ధం ముగిసేవరకైనా బ్రిటిషు ప్రభుత్వం వారి భారతపరిపాలనా విధానంలో మార్పులుండనట్టు విదితమైందనీ, భారత స్వపరిపాలనాశయాన్ని గురించి వేవెల్ సేనాని పలవనే వారికి ముందు ఎందరో రాజప్రతినిధులు వాగ్దానాలు చేసినప్పటికీ భారతీయు లింతవరకు ఆశలపై పడ్డ బ్రతకవలసినవారే కాతున్నారనీ మొన్నటిదినం మేము వ్రాశాము. వేవెల్ నియామకంవల్ల భారత పరిపాలనావిధానంలో మార్పుండబోదని కామన్సు సభలో నిన్న తాము చేసిన ప్రకటనద్వారా ఎమెరీగారు భారతప్రజలను సంతోషపెట్టజూచినట్టయితే, ఇండియామంత్రిగారి అమాయకత్వానికి తప్పకుండా జాలిపడవలసివుంటుంది. రాజకీయ పరిజ్ఞానంగాని, రాజ్యాంగానుభవంగాని లేని యావజ్జీవపైనికుణ్ణి ఒక్కడిని సర్వసర్వం సహాధికారంగలిగిన రాజప్రతినిధి గద్దెపై కెక్కించినటం చేత, ప్రస్తుతం అమల్లోవుండే నామమాత్రపు రాజకీయపరిపాలనకూడా రూపుమాసి, దానిస్థానంలో నగ్నమైన సైనికాధికారమే చెలరేగవచ్చునని ఈ దేశంలోనూ, ఇతర దేశాల్లోనూ కొంతమంది సంశయించిన మాట వాస్తవమే. ఈ అనుమానాలు నిరాధారాలని చెప్పటానికే వేవెల్ సేనానిగారిని, ఎమెరీగారుగానీ పై విధంగా ప్రకటనలు చేసివుండవచ్చు. కాని, భారతదేశంయొక్క ప్రస్తుత స్థితిని గురించి పరిశీలించని వ్యక్తి ఎవరికైనా కనుపించేనా? బ్రిటిషు భారతదేశాల ప్రస్తుత సంబంధాన్ని జూసి తృప్తి వహించే బుద్ధిమంతు డొక్కడైనా వున్నాడా? నేడు మధ్యలో వున్న భారతరాజ్యాంగం ప్రజాప్రభుత్వమన్న పేరుకు లాయకేనా? భారతాంగ్ల జాతులమధ్య నేడు ప్రబలివుండే అనుమానం, అవిశ్వాసాలు మూడు నూరేళ్ల సంవత్సరాల్లో ఎన్నడుగానీ ఇంత పెచ్చరిల్లి వుండలేదనటం సత్యేతరమా? బ్రిటిషువారు భ్రమపెట్టుతూవున్న స్వపరిపాలనాశయం భారతీయులకు బంగారు లేడివంటిది అనటంలో అతిశయోక్తి ఏమాత్రమైనా కలదా? అలాంటప్పుడు 'మా విధానంలో మార్పుండదని ప్రకటించినంత మాత్రాన ఎవరికి తృప్తి?

ఏడు, ఏడున్నరసంవత్సరాలు అవిచ్ఛిన్నంగా, అప్రతిహతంగా అధికారం చాలాయించిన లిన్‌లిత్‌గో ప్రభువుయొక్క పరిపాలనా దక్షతను ప్రస్తుతించి, వేవెల్‌గారు పీఠి కేమాత్రం పెనుకబడరన్నారు ఎమెరీగారు. బ్రిటిషు భారతదేశాల మైత్రికి సర్వాసర్థజాయకంగా పరిణమించిన లిన్‌లిత్‌గో ప్రభు పరిపాలన వింతగా కొనియాడి, వేవెల్‌గారింతకంటె తక్కువవారు కారని పోల్చి చెప్పటంలో, ఎమెరీగారి అంతరంగికోద్దేశ మేమైనప్పటికీ, ఈ యోగ్యతాపత్రంవల్ల వేవెల్ సేనానికి అపకీర్తిని మాత్రమే అంటగట్టినవారయినారు. 'బ్రిటిషువారి అచంచల స్వభావం, భారతీయుల సనేమిరాతత్వం, అనుమానం, వైషమ్యం ఈ మొదలైనపరిస్థితులు యావత్తూ పూర్వార్జితంగా వేవెల్‌గారు అనుభవించ బోతున్నారు' అని బ్రిటిషు కార్మికపత్రిక డెయిలీ హెరాల్డు వ్రాస్తున్నది. ఇలాంటి పరిస్థితులకు కారణ భూతమైన లిన్‌లిత్‌గో ప్రభు పరిపాలన ప్రశంసార్హ మేనా? లిన్‌లిత్‌గో ప్రభు వనుసరించిన విధానానికి జాయింటు భాగస్వాములు చర్చిల్, ఎమెరీ ప్రభృతులు. కాబట్టే, 'ఇంతవరకు ఎమెరీగారెక్కి కూర్చున్న ఎత్తుకొమ్మనుంచి ప్రభుత్వం కిందికి దిగిరావలెననీ, ఆత్మసంతృప్తిని వదలి భారత రాజకీయ ప్రతిష్టంభనం పరిష్కారమయ్యేవరకు సమాధానానికై ఎడతెగకుండా ప్రయత్నించ వలెననీ' డెయిలీ హెరాల్డు బ్రిటిషు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నది. కాని, బ్రిటిషుప్రభుత్వం ఈ హెచ్చరిక నెంతవరకు పాటిస్తుందో చెప్పలేము. అంతేకాకుండా బ్రిటిషురాజ్యాంగ వేత్తల వాగ్దానాలకువలెనే, భారత పరిపాలనా వ్యవహారాల్లో బ్రిటిషు కార్మికపక్షపు హెచ్చరికలకుకూడా ఎంతటి విలువకట్టవచ్చునో భారత ప్రజలు ఎరుగక పోలేదు.

బ్రిటిష్ విమానదాడులు దుర్భరం

జర్మనుల హాహా కారాలు

లండను, జూను 24:—

జర్మను యుద్ధవార్తలను జర్మను రేడియోలో ప్రకటించేటటువంటి హాన్సువాన్ స్టాబో నేడు గురువారం రాత్రి యిట్లు చెప్పెను:—పోలెండు ముఖ్యపట్టణ మయిన వార్సానగరమును జర్మనులు జయించిన తర్వాత నేను వెళ్లి చూచితిని. ఫ్రాన్సులోని కలేవగరంలోని ప్రతి యింటిని జర్మనులు కుట్టడించి అనగా దాన్ని ధ్వంసంచేసి వదలివేసిన తర్వాత కలేవగరం నేను చూచాను. రహస్యాలో రహస్యములు అభేద్యమైన దుర్గముగా బందోబస్తుచేసిన పట్టణాలమీద జర్మనులు బాంబులు వేసి ఫిరంగులుకాల్చిన తర్వాత ఆ రహస్యపు పట్టణాలను నేను చూచాను కాని, జర్మనీపశ్చిమ భాగంలో అనేక పట్టణాలవద్దకూడా నేను అనేకసార్లు అగి చూచాను. ఈ జర్మను పట్టణములు (మిత్రవిమానాలు వేసిన బాంబుల వల్ల) ధ్వంసమైనట్లుగా పైకెప్పిన వేవియు లేవు. జర్మను పశ్చిమభాగంలోని రూరు పరగణాకు తగిలినదెబ్బ నిజంగా చాలాపెద్ద దెబ్బ. అక్కడజరిగిన విధ్వంసమును మానవమాత్రుడు వర్ణించలేడు. ఆప్రాంతాలు ఎంత ఘోరంగా నాశనమైనాయో కండ్లారా చూచినవే తప్ప, ఊహించుకొనుటకు ఎంత మాత్రమును సాధ్యంకాదు. పట్టపగలు నిర్భయంగా దాడి జరుపుచున్న బ్రిటను బాంబర్లు విమానాలను ఎదిరించుటకై మన జర్మను పోరాటవిమానములు పోవుచున్నవి. కాని అబ్రిటిషు బాంబరు విమానాలలో అమర్చబడిన ఫిరంగి దెబ్బలధాటి ఎటువంటిదో మన పోరాట విమానాలకే తెలియవలెను.

విధ్వంస జర్మను ప్రాంతాల దాండిశీకులు

శుక్రవారాత్రి జర్మను రేడియోలో ఇట్లు చెప్పబడెను:—

మిత్రవిమానాలు బాంబులు వేయుటవల్ల జర్మనీలో నాశనమైన ప్రాంతాలలోని జనులు ఇతరప్రాంతాలకు పారిపోవుచున్నారు. జర్మనీలో భద్రంగా ఉన్న ప్రాంతాలలోని ఇండ్లలో ఇతరులకు శరణ్యమొసంగుటకై ఎక్కువ గదులుగల ఇండ్లు యజమానులందరూ, కాందిశీకుల కుండుటకై నివాస సౌకర్యము కలుగజేయవలెనని జర్మను ప్రభుత్వ మొక ఉత్తరువును జారీచేసెను. ఈ ఉత్తరువు జూలై 1 తేదీనుండియు అమలులోనికి వచ్చును.

స్థానిక వార్తలు

అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారి విడుదల

వేలూరు, జూన్ 24:—

మాజీ మదరాసు ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారిని అనారోగ్యకారణములచే వేలూరి జయిలునుండి యెట్టి పరుతులున్ను లేకుండా నేడు విడిచిపెట్టారు. ట్రీటరు యీ వార్త వేలూరునుంచి మదరాసు వెళ్లారు. మదరాసునుండి బెజవాడ వెళతారు.

ఉద్యోగుల మార్పులు

శ్రీమతి టి. యస్. ఎతిరాజమ్మ, యస్. వసంత కృష్ణస్వామిగార్లు కింగు ఇన్‌స్టిట్యూటులో అసిస్టెంటు సర్జనులుగ నియమింపబడిరి.

మిసు డిసోజాగారు ఆంధ్ర మెడికలు కాలేజీ లాబరేటరీలో అసిస్టెంటు సర్జనుగ, శ్రీమతి బి. జానకిగారు ఆ కాలేజీలో అప్రెంటీసులకు అసిస్టెంటు ప్రొఫెసరుగను, ఎ. కుమారస్వామిగారు ప్రొఫెసరుగను నియమింపబడిరి.

మిసు యు. కరీమాబీగంగారు రాయపురము ఆస్పత్రిలో అసిస్టెంటు సర్జనుగ నియమింపబడిరి.

యల్. బి. వి. చౌదరిగారు బెజవాడ ఇంకంటాక్సు ఆఫీసరు కాకినాడకు మార్చబడిరి. వారి స్థానే సి. ఆర్. కృష్ణరావుగారు నియమింపబడిరి.

యం. విఠలరావుగారు కాకినాడకు యస్. సీతారామపాత్రుడుగారు, విశాఖపట్నమునకు జిల్లా వ్యవసాయశాఖోద్యోగులుగ మార్చబడిరి.

ఎ. సుబ్బారాయుడుగారు, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు సెలవునుండి రాగానే, నంద్యాల డివిజనులో నియమింపబడిరి.

ఎ. వెంకటేశ్వరులుగారు బళ్లారి కోఆపరేటివు డిప్యూటీ రిజిస్ట్రారు జూను 4 నుండి 20 రోజులు సెలవయినాక కడపజిల్లాకు మార్చబడిరి.

కె. ఎస్. గోపాలకృష్ణనుగారు ఉత్తరార్కాటు జిల్లా వరదల నివారణ స్పెషలు అసిస్టెంటు ఇంజనీరుగ మార్చబడిరి. వారి స్థానే టి. వి. గణపతియ్యరుగారు వేలూరులో అసిస్టెంటు ఇంజనీరుగ పనిచేయుచుందురు.

డిప్టీకలెక్టరుల మార్పులు

కె. వైద్యనాథనుగారు చిత్తూరు జిల్లాలోను, మహమ్మదు గౌజుమెహి ఉద్దీనుగారు కృష్ణజిల్లాలోను మిలిటరికి జాగాలు కొనే స్పెషలు ఉద్యోగులుగ నుండిరి. వీరు యిదివరకు గుంటూరులోను, తూ. గోదావరిలోను కమర్షియలుటాక్సు ఆఫీసరులుగ నుండిరి. వీరిని బెజవాడ, విశాఖలందు గ్రేయిన పర్చేజింగు ఆఫీసరులుగ నియమించిన వుత్తరువు రద్దుచేయబడింది.

టి. గజపతిరావు నాయుడుగారు చిత్తూరులో డిప్టీకలెక్టరుగను, టి. కె. సుందరరాజ మొదలియారు అనంతపురంలో ట్రజరీ డిప్టీకలెక్టరుగను నియమింపబడిరి.

ఎస్. రాజమయ్యంగారు స్టాంపుడ్యూటీ సబ్రిజిస్ట్రారుగ నియమింపబడిరి.

పంటల అభివృద్ధి

ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

తూర్పు గోదావరి, ప. గోదావరి, కృష్ణ, గుంటూరు (నెల్లూరు) లందు, తంజావూరు నందు కాల్వలకొసను సముద్రతీరాన ఉండు భూములు యిదివరకు పల్లపుపంటలు పండించక బంజరుగానున్నవాటిని 1353ఫస్లీయందు సాగుచేసుకొనుటకు నీటితీరువా మూడేండ్లవరకు లేకుండా చేసుకొనవచ్చునని ప్రభుత్వంవారు ఉత్తరువుచేసిరి. ఈ సౌకర్యము గల భూముల జాబితా జిల్లాగజిటులందు ప్రకటింపబడును.

మౌ. సీతారామరెడ్డిగారు

శ్రీ మౌ. సీతారామరెడ్డిగారు ఎం. ఎల్. ఎ., వేలూరు జయిలునుండి 1 నెల పెరోలుపై విడుదలచేయబడిరి.

రోడు మరమతుకుగా సుగ్రాంటు వైసిపార్సు

పొంతియనురోడును, మాంబలిసురోడు నుండి పోలీసు కమిషనరు ఆఫీసురోడు వరకు బాగుగా మరమతుచేసి మంచిస్థితిలో నుంచుటకు రూ 21800 గ్రాంటును మదరాసు కార్పొరేషను వర్కు కమిటీ నిన్న టిచభలో సిపార్సు చేసెను.

అమెరికా నేవలకు వైమానిక బలం

వాషింగటను, జూను 24:—

రాబోవు ఆర్థికసంవత్సరంలో అమెరికా సైన్యానికి అధికంగా 115 వేల కొత్తవిమానాలు సప్లయిచేయబడెను. అని అమెరికా విమానదళములకు అధిపతియగు హెప్టీ సెంటు జనరలు హెన్రీ హెప్ అర్నల్డుగారు నేడు అమెరికా శాసనసభయగు ప్రజాప్రతినిధి సభయొక్క నిలువరక్షణ కమిటీవారితో చెప్పిరి.

ఇండియాకు సంబంధించిన 50 అంశాలు

బొంబాయిలో ప్రకటింపబడిన గ్రంథం నిషేధింపబడినది

బొంబాయి, జూను 24:—

ఇండియాకు సంబంధించిన యాభయి అంశాలు అనేశీర్షికతో యింగ్లీషులో వ్రాయబడిన ఒక గ్రంథమును యిప్పుడు ప్రకటించారు. దీనిని బొంబాయి వైభవ ముద్రాలయంలో అచ్చువేశారు. కొంతమంది విద్యార్థులు దీనికి సంపాదకులుగావున్నారు. ఇండియాప్రెసు ఎమర్జెన్సీపవర్సు చట్టం ప్రకారం యీ గ్రంథములు నిషేధించబడెను. దీని ప్రతులు అన్నిటిని వశపరుచుకొనవలెను అని బొంబాయి దొరతనంవారు ఒక వుత్తరువును చేశారు.

1500 రూపాయలు ధరావతు

ఈగ్రంథమును అచ్చువేసిన వైభవముద్రాశాలను పోలీసువారు సోదా చేశారు. అక్కడ వున్న ప్రతులనన్నిటిని తీసుకొని పోయారు. ఈగ్రంథమును అచ్చువేసినందుకు 1500 రు ధరావతు కట్టవలెనని బొంబాయి దొరతనంవారు యీ ముద్రాశాల యజమానికి నోటీసు పంపారు.

భన్సాలీ, ఆనేగార్లు

చిమూరుకు వెళ్లవచ్చును

వర్ధా, జూను 23:—

నిన్న ఉదయం, ఆచార్య భన్సాలీగారు, యం. యన్. ఆనేగారితో సంప్రతించిరి. భన్సాలీగారు త్వరలో చిమూరు పోవుటకు నిశ్చయించుకొనిరనియు, ఆనేగారు వారితో కూడ చిమూరుకు పోవుటకు ఒప్పుకొనిరనియు, మున్షీగారు కూడ వారిని కలియవచ్చుననియు తెలియుచున్నది.

అమెరికా-బ్రిటనుల మిలిటరీ ఒడంబడిక

కాంగ్రెసులో క్లేర్‌లూస్ సతి సూచన

వాషింగటను, జూను 25:—

యుద్ధానంతర విదేశాంగవిధానము నాధారము చేసికొని అమెరికా సంయుక్త రాష్ట్రములు బ్రిటనుతో మిలిటరీ ఒడంబడిక చేసికొనవలెనని కాంగ్రెసు సభలో నేడు క్లేర్‌లూస్ సతి చెప్పెను. స్వతంత్రమగు విదేశాంగవిధానమును నవలంబింపకుండ బ్రిటను యుద్ధవిధానముల ననుసరించుచున్నందుకు ఆమె ప్రభుత్వవారిని తీవ్రముగా ఖండించెను. బ్రిటిషుకామన్ వెల్త్‌తో స్థిరమగు ఒడంబడిక చేసికొనుటకు గల హద్దులను వెంటనే విచారింపవలెనని సూచించెను.

మాటి మాటికి సభ్యులు అడ్డుపడుటవల్ల ఆమె ఉపన్యాసము సూటిగా చేయజాలకపోయెను. ఈ ఉపన్యాసం కాంగ్రెసు సభ్యులలోను రాజకీయవర్గములలోను చాలా కలవరము కలుగజేసెను. రిపబ్లికనులు వాక్స్వాతంత్ర్యములు గావించిరి. యుద్ధమునకు పూర్వము రూజువెల్టు అవలంబించిన విదేశాంగ విధానము నామె ఖండించినందులకు డిమొక్రాట్లు తీవ్రమగు అసమ్మతి ప్రకటించిరి. కాని చర్చ అనంతరం జరిగిన బాలీ సంభాషణలలో, బ్రిటనుతో యుద్ధానంతర ఒడంబడిక చేసికొనవలెనని ఆమె గావించిన సూచనతో చాలామంది ఏకీభవించిరి.

యుద్ధంలో అమెరికా జననష్టం

వాషింగ్టను, జూను 24:—

యుద్ధం ప్రారంభమైనప్పటినుండి ఇప్పటివరకు అమెరికాయుద్ధంలో నష్టమైనమొత్తం జనసంఖ్య 90,960. ఇటీవల ప్రకటింపబడిన నాకాశాఖ నష్టాలతో కలిపి మొత్తంమీద ఆశాఖవారు 26,902 మంది నష్టమయి యున్నారు. అందు 7604 చనిపోయినవారు. 11010 తప్పిపోయినవారు. 3556 ఖయిదీలు కలరు, ఈ దినం యుద్ధశాఖ కార్యదర్శి కలనలు స్టిమ్సన్‌గారు ప్రకటించిన సైన్యశాఖ నష్టాలతో కలిపి మొత్తం సంఖ్య 90860 అనుచున్నది.

యుద్ధ ప్రారంభంనుండి అమెరికాసైన్యశాఖలో యింతవరకు మొత్తం మీద 68958 జననష్ట మేర్పడినదని యుద్ధకార్యదర్శి కలనలు స్టిమ్సన్‌గారు నేడు పత్రికా ప్రతినిధుల సభలో తెలిపిరి. ఆ మొత్తంలో 7528 చనిపోయినవారు 17128 గాయపడ్డవారు 22687 తప్పిపోయినవారు 16615 ఖైదీలుకలరు.

ఫిలిప్పైనుదీవుల యుద్ధంలోనే అత్యంత నష్టంకలిగెను. అక్కడ 31610 మంది నష్టమైరి. 17931 మంది తప్పిపోయిరి. 10552 మంది ఖైదీలైరి. ఉత్తరాఫ్రికాలో 18738 మంది సైరిత పెషీఫికులో 4842 మంది దక్షిణపెషీఫికులో 2028 మంది నష్టమైరి.

జర్మనీపై దాడిలో మిత్ర విమాన అసాధారణ ప్రజ్ఞ

స్పీజామీదను ఫ్రెడరిక్కు పోవెను మీదను బాంబులు

లండను, జూను 24:—

బ్రిటిషు విమానాలు ఇంగ్లాండునుంచి బయలుదేరి జర్మనులోని కాన్‌స్టాన్స్ సరస్సు ఒడ్డునఉన్న ఫ్రెడరిక్కు పోవెను నగరములోని ఫ్యాక్టరీలమీద బాంబులు వేసి, సరాసరి ఉత్తరాఫ్రికాలోని బ్రిటిషు విమానాశ్రయములకు చేరెను. అనటినుండి తిరిగి యీ బ్రిటిషు విమానాలు బయలుదేరి ఇటలీలోని స్పీజి యము మీద బాంబులు వేసి బోవా మీదుగా తిరిగి ఇంగ్లండుకు చేరెను. ఈ విధంగా ఇంగ్లాండుకు చేరెను. ఈ విధంగా ఇంగ్లాండు నుంచి బయలుదేరిన బాంబరు విమానాలు, జర్మనీమీదుగా ఆఫ్రికాచేరి ఆఫ్రికానుంచి తిరిగి మొత్తము 80 గంటలలో ఇంగ్లాండుకు చేరెను. మొత్తము 4 వేల మైళ్లు ప్రయాణం చేసెను.

ఈ విమానాలు చాలా యింజనులుకలవి. రానుపోను జరిగిన ఈ విమానదాడియాత్రలో మిత్రవిమానం ఒక్కటియైననష్టముకాలేదు. ఇటువంటి అద్భుతప్రజ్ఞ ఇదివరలో బ్రిటిషు బాంబరువిమానాలు చూపియుండలేదు.

జర్మనులు చాలా విమానాల్ని ఫిరంగులతోను సర్చిలైట్లతోను పోరాట విమానాలతోను బందోబస్తుచేసిన ప్రాంతాలమీదుగా తప్పించుకొని ఎగిరి వెళ్లి తిరిగి రాగల్గినవి. ఫెరారిక్కు పోలెనువద్ద జర్మనుల జెప్పిలిన ఫ్యాక్టరీలు కలవు 3 యకరముల ఫ్యాక్టరీ కలదు. కాని యిప్పుడు అక్కడ జెప్పిలిన నలం (ఆకాశనౌకలు) తయారుచేయబడుచు లేదు. విమానాలు వచ్చుచున్నట్లు గుర్తింపగల సూక్ష్మశబ్దగ్రహణ యంత్రములు ఇచట తయారు చేయబడుచున్నవి. ఈ మూడు యకరాల ఫ్యాక్టరీ ధ్వంసం చేయబడెను.

వెళ్లేటప్పుడు మిత్రవిమానాలు రాత్రివేళనే ప్రయాణంచేసి తెల్లవారేసరికి శత్రుప్రాంతాలను తప్పించుకొని ఉత్తరాఫ్రికాకు చేరెను. తిరిగి చీకటిపడిన తర్వాతనే బయలుదేరి ఇంగ్లండుకు చేరెను. తిరుగు ప్రయాణంలో స్పీజామీద బాంబులువేసెను. అది ఇటలీకి చెందిన యుద్ధనౌకాదళ స్థానం, ఆచట వేయబడిన బాంబులవల్ల అచటనున్న కిరసనాయిలు పెట్రోలు ఆశయములు తగులబడినవి. స్పీజావద్ద మన విమానాలకు శత్రువుల ఆటంకము యెక్కువగా లేదు. కాన్సి జినోవావద్దకు వచ్చేసరికి చాలా శత్రువిరోధం కలిగింది. స్పీజారేవు చాలావరకు ధ్వంసమయినది.

500 బ్రిటిష్ విమానాలదాడి

బెల్జియంమీదను ఫ్రాన్సుమీదను

నేడు ఫ్రాన్సు ఉత్తరభాగంమీదను, హాలండుమీదను సుమారు నాలుగైదువందల బ్రిటిషు విమానాలు దాడిజరపెను. ప్లష్షింగు మొదలుకొని షెర్బోర్గు వరకును విమానదాడి జరిగెను. షెర్బోర్గు వద్ద సూపెర్టసు విమానాశ్రయంమీద బాంబులు వేయబడెను. సెయింటు ఓమరుమీదను, రాజ్‌కోటుమీదను అబ్బీవిల్లు విమానాశ్రయంమీదను బాంబులు వేయబడెను. ప్లష్షింగువద్దనున్న కిరసనాయిలు కటాహములమీదను రేవుమీదను బాంబులు వేయబడెను.

బ్రిటిషు విమానాలతోబాటు అమెరికను విమానాలుకూడా రెండుసార్లు దాడిజరిపెను. మొదటిదాడిలో ఒక జర్మనువిమానం పడగొట్టబడెను.

స్పీజియా విమానదాడి వివరములు

లండను, జూను 24:—

స్పీజియామీద విమానదాడి జరుగుటకిది ఆరవ పర్యాయము. గత ఏప్రేలుమాసంలో విమానదాడి జరిగెను. తిరిగి యిప్పుడు జరిగినది. స్పీజియాలో ఇటలీకి చెందిన యుద్ధనౌకలు జలాంతర్గాములు చాలావున్నాయి. సానేనితో ప్రాంతంలో ఆయుధాగారములు 200 యకరముల ప్రదేశంలో కలవు. అచట జలాంతర్గాముల వివిధయంత్రభాగాలు తయారుచేస్తారు. ఓడెరోబెర్మీవద్ద జలాంతర్గాములను నిర్మిస్తారు. గతరాత్రి (జూను 23 తేదీ రాత్రి) స్పీజియామీద బాంబులు వేయబడెను. స్పీజియామీద బాంబువేసిన విమానాలు జూను 21 తేదీ రాత్రి జర్మనీలోని ఫ్రెడరిక్కుపోలెనుమీద బాంబులు వేసి ఉత్తరాఫ్రికాకువేగి తిరిగి ఉత్తరాఫ్రికానుంచి జూను 23 తేదీరాత్రి జయులుదేరి స్పీజియామీదకు వచ్చెను.

హాలనగరంలో మ్యూజియం తగులబడెను

లండను, జూను 24:—

